# బహిరంగము

కీ॥ శే॥ పూడిపెద్ది వెంకటరమణయ్య

★

త్రలవంచి ఉలిద్బించి పనిచేస్తున్నాడు-బండరాళ్లు, గుండపేళ్ళు-ఆ పగటి వెలుగులోకూడ అగ్ని కణాలు తూలుతున్నాయి అప్పుడప్పుడు మిణుగురులలాగు, చిన్న పొగతెగలాగు ధూళిరేగుతూండా ఉలిసాల్కనుండి, ఆ పాడవాటి రాతి క్రొనను జలాశయంలో చేపలాగు సహజంగా సదుపాయంగా కూర్చున్నాడతడు-కన్నులు గంట్లమీద చెవులు గద్దంమీద-కాఠిన్య మలవరచికొన్న బాహ్యచైతన్యం-అకే ధ్యానం. చేరువ నడిచే వారి అడుగులచప్పుడుకూడ వాని చెవిపట్టలేదు. తెగనున్న రాయి-సగము తెగిన రాయి-చీల్చి విడచిన రాయి-పొల్చివిడచిన రాయి-నిడుపుగా, ముదుపుగా, గరుసుగా గాయపుటోదలితో పడి ఉన్నాయి ఆ ప్రదేశమంతా-యుద్ధభూమి స్ఫురిస్తూండా మిట్టమైదానం పునఃసృష్టికై ఆ కళేబరముల చక్కదిద్దుతున్నాడేమో అనిపిస్తూంది. వాని కార్యదీక్షా, ఒకడై తానే ఆ ప్రదేశమున సజీవునిగా కదలడం చూస్తే-ఏదో ప్రత్యేకత తోస్తుంది.

టక్కున చేతు లాపి, తలయెత్తి ఆ త్రోవను చూచేడు-వాని కన్నులలో ఇంకా బండరాళ్ళే ప్రతిఫలిస్తున్నాయి. ఏదో దీక్షగా ఆ త్రోవనే నిదానించి చూచేడు-ఎవరో తనవంక వ్రేలూని తమలో తాము మాట్లాడుకుంటున్నారు-అది దూషణమూ భూషణమూ-సందేహముతో తన దేహము నిలువునా పరీక్షించుకున్నాడు-పదేండ్ల క్రిందట తానెట్టున్నాడో నేడూ అట్టే ఉన్నాడు-ముడుకులమీదికి కట్టికొన్న చిన్న గామంచా ముతుకగుడ్డ బనియనూ, సాలోచనగా రెప్పలువాల్చి చేతివ్రేళ్ళు చూచుకున్నాడు-అదొకపనిగా చేరువనున్న సానరాతిమీద ఉలి నూరేడు-దాని కొనవాడి పరీక్షించేడు వ్రేలికొనలంటే అంటకుండ తడవి-తన్ను తాదనుకొని తిరుగా తల వంచికొని పనిచేసికొనుచున్నాడు.

“గోపాచారి”-తన పేరే-ను త్రిచప్పుళ్ళ నడుమనొ త్తిగిలి, నలిగి, లీలగా వినబడింది. ఎవరో హితుడో, సన్నిహితుడో- తన పేరెవరు పలుకుదురు? తలయెత్తి ఆ త్రోవను చూచేడు-ఇద్దరు మాటలాడికొనుచు తిరిగితిరిగి తన్నే చూస్తూ మందహాసా లొలికించుకుంటూ వెళుతున్నారు-వారిని గుర్తుపట్టుటకు మాద్కుఅ సాందీర్చగాని గోపాచారి. వారు దూరమైనారు-వారు తన్నుగూర్చి మాటలాడికొంటున్నారనుట స్పష్టమే, ఏమని? ఉలి నేల పడవేసి ఊపిరులు బిగియబట్టి వింటున్నాడు-స్వవిషయం-“విరాహమూర్తి, ఇంత మోహనమూర్తా?” అన్న ఆడుతెంగు పలుకు వారినూ “గాని మాటకేమి. అమునిపటి మోపున మట్టిపయిని భూగోళము చూచే తానని మనగొంతు శబ్దించింది. త్రుళ్ళిపడి గోపాచారి వెనుదిరిగి చూచేడు-వారాతనిని చూచి సారకంగా నవ్వుకొని సాగిపోయారు.

తన పేరు, తన చేత, తన చేవ-, నిజమే- ఉబ్బిపోయాడు-ఎఱ్ఱపడ్డ ముఖంతో సగము కట్టుపనిలోనున్న ఆ గర్భాలయం స్వతంత్రంగా చూచేడు.

ఎందరో వచ్చిచూచి సేవించి వెడలుతున్నారా గర్భాలయంలో ప్రతిష్ఠించిన విగ్రహమూర్తిని-అందరూ అన్నివిధాల దాని లాలిత్యాన్ని మెచ్చుకొంటున్నారు-తాను, చేతకాలమున, ఊదేశింపని శిల్పచతురిని వారు చాటుతున్నారు-చెమ్మగిల్లిన కన్నులతో తన వ్రేలికొనలు చూచుకున్నాడు గోపాచారి. నేల నిద్రపోతూన్నట్టు పడిఉన్న చిన్నఉలి తన కలవాటయిన అభిమానపు పనిముట్టును మెచ్చుకొనే చిరునవ్వుతో మిలమిలా చూచేడు.

ఇందరిన్ని నోళ్ళ మెచ్చుకొనే శిల్పచాతురిని




నౌకాములను కాగితపు ద్రవ్యము సులభముగా ఒక తావునుండి మరియొక తావునకు తీసికొని పోవుటకు అనుకూలముగా నున్నది. అయితే, రాకపోకలసాధనములు అభివృద్ధియై, వ్యాపారము విస్తరించుటచేత, దూరప్రదేశములనుండి పైకముఇచ్చుట పుచ్చుకొనుటలుజరుగవలెను. పైకమునుఎల్లప్పుడు మనిషిద్వారా పంపుట సాధ్యముకాదు. కనుక, అంతకంటె భద్రమైనట్టియు, సులభమైనట్టియు మార్గమును కనుగొనవలసియుండెను. ఈ క్లిష్టపరిస్థితి నెదుర్కొనుటకై హిందూదేశపు సాహుకార్లు బిల్స్ ఆఫ్ ఎక్స్చేంజి లేక హుండీలను సృష్టించిరి. పేర్కొనబడిన మనిషికి ఏదో ఒక మొత్తమును చెల్లించవలసినదిగా నిర్దిష్టమైన వర్తకుని కోరు ఒక పత్రమే బిల్ ఆఫ్ ఎక్స్చేంజి లేక హుండీ అనబడును. క్రమేణా వీనికి బదులుగా యిప్పుడు సాధారణముగా వాడుకలోనున్న చెక్కులు, డ్రాఫ్టులు అమలులోనికి వచ్చెను. వస్తువునకు బదులు వస్తువు నిచ్చునట్టి ప్రాచీనపద్ధతితో పోల్చిచూచినపుడు ఇప్పుడు ఎంత ఔన్నత్యస్థితికి వచ్చితిమి! ఈనాడు మీరు హిందూదేశములో లేక ప్రపంచములో నెక్కడనైనను సరుకులను కొని, ప్రఖ్యాతిగాంచిన బ్యాంకుపేరిట చెక్కునుగాని, డ్రాఫ్టునుగాని యివ్వవచ్చును.

దాచిపెట్టుకొనుటకూడ చాలా సురక్షితమైనదిగాను, లాభకరముగాను ఉన్నది మీరు సెక్యూరిటీల (హామీ పత్రముల) నైనను కొనవచ్చును, లేక బ్యాంకులలో ధనమును దాచుకొనవచ్చును కాని, నేడు నేషనల్ సేవింగ్సు సర్టిఫికేట్లలో అన్నిటిలోకన్న యెక్కువైన లాభమున్నదనియు, పరిపూర్ణమైన భద్రత కలదనియు ప్రతి మంచి వ్యాపారస్థునికి తెలియును. గడువు నాటికి నూటికి 50 వంతులు అధికమగును. అనగా, ప్రతి రూ. 10 లు, 12 సం॥ల తర్వాత రూ. 15 లు అగును. వడ్డీ మీద ఆదాయపు పన్ను లేదు. మీరు ఇప్పుడు 5 రూపాయలు మొదలు 15,000 రూపాయల వరకు ఏ మొత్తమునైనా పెట్టుబడి పెట్టవచ్చును. కొద్ది మొత్తములను దాచుకోగలవారు 4 అణాలు, 8 అణాలు, 1 రూపాయి సేవింగ్సు స్టాంపులను కొనవచ్చును. సర్టిఫికేట్లను యిప్పుడు 18 నెలల తర్వాత రొక్కముగా మార్చుకొనవచ్చును. (5 రూపాయల సర్టిఫికేట్లకు 12 నెలలు).

ముందు అవసరములకుగాను దాచుకొనుడు

# నేషనల్ సేవింగ్సు సర్టిఫికేట్లను కొనుడు

ఇది జనాదరణనుపొందిన పెట్టుబడివిధానము

పోస్టాఫీసులలోను, గవర్నమెంటు వారిచే నియమింపబడిన అధికారముపొందిన ఏజెంట్లవద్దను, సేవింగ్సు బ్యూరోలలలోను దొరకును.

తా నుద్దేశింపలేదు. వారే తన రచన ఎంత పాకాన బడ్డది, తా ననుకోకుండా! వాని చాకచక్య జ్ఞానాంకురము వారి కనుగొలుకుల నెలుని చిగురు మొగ్గలు పొడిచినవి. నిలువునా వాని శరీరం పులకించి ఔన్నత్యమును సూచించింది.

జయనినాదంవలె గంటానాదం మ్రోగిందా గర్భాలయద్వార గహ్వరమునుండి ప్రతిధ్వనితో నినుమడించిన నాదపటిమతో-దానిని దాటి, మ్రోగుతూంది, విరుస్తూంది, రస మొలుకుతూంది, సౌకుమార్యం నెరపుతూంది-పరిమళిస్తూంది ఆ శిల్పరచన-వాని అంతరంగం నిండి కింతనటన చేస్తూంది-కలగంటూన్నట్టు కళ నెఱింగిన గోపాచారిలో కళావాత్సల్యం రేగింది.

తన శిల్పామూర్తి ఆ గర్భాలయంలో అంతి శోభాయమానంగా అందరి కన్నుల కానందం ఇస్తున్నది. ఎలాగుందో! నా డెప్పుడో-పూర్తి చేసి మెరుగుదిద్ది-అల్లుని చేతిలో కూతును బెట్టినట్టు ఆ రచనను తేరిచూడకుండా వారి కొప్పించేశాడు దూరానబెట్టి. సన్నచేసిన చూపులతో ఒంటికంటితో ఓరచూపుతో-ఏమీ ఎందుకు అవకాశమీయలేదా నాడు యజమాని-ముహూర్తంకదే తొందరయింది. నిట్టూర్చేడు గోపాచారి-బిడ్డను చూడాలనే వెఱ్ఱిప్రేమలాటిది వానిలో రేగింది. ఆ తహతహ అడచుకోలేకపోయాడు-కుదురుగా కూర్చున్నవా డదరిపడి లేచేడు-చేరువనే చేచాపుడు దూరంలోనే ఉన్నత శిల్పాన్ని చూచి రావడాని కాతడు పడిన ఆయత్తం, ఆత్రతా—

ఆ పూరియింటిలో పెణకనుండి వ్రేలాడుతూంది-ఆ కళాప్రజ్ఞ గల గోపాచారి పై మీద బట్ట ధూళి పట్టి పొగబారి, దానిని దులిపి భుజాన పడవేసికొన్నాడు.

ఆలయముఖమై అడుగులు వేడుతున్నాడు. అంటే చూస్తూ-వాని నడకలో, వాని తూనికలో ఆ పై మీదిబట్టు భుజాన ఇముడుటలో ఎదో కళాలాలిత్యం తలచూపుతూంది. వానినే చూస్తున్నా రక్కడి సేవకులూ మున్నగువారు-వారి చూపులు బరువుగా క్రీగంట లక్షిస్తున్నాడు గోపాచారి. కుడిగున్నం సమీపించేడు— "అటు పోకూడదు, కైంకర్య సమయమన్నాడా చేరువనున్న మూడు పట్టీల నామపు ముఖతో, నల్లని గ్రీకుశిలావిగ్రహంలాటి నిర్మాణ పటిమతో నున్న అచారి యొకడు.

గోపాచారి తెల్లబోయి-సమయమేమో చూచి రమ్మన్నాడు.

సమ్మార్జనమయిన దిప్పుడే-సమయ మెక్కడ మధ్యాహ్నం రమ్మన్నా డా శాలాచారి. వెను దిరిగేడు గోపాచారి. అశ్రమ స్వీకారమున కేక పుత్రుని దిగబెట్టిన తండ్రివలె దిగులుగా తన కుటీరానికి మరలేడు.

నిన్న మొన్న, అతడు విన్న తన శిల్పచాతుర్యవ్యాఖ్యానవిశేషాలే విడివిడిగా, కలగలుపుగా, వాని హృదయంలో కదలుతున్నాయి. ప్రత్యక్షమును వీడి ప్రమాణలేశంతో సంతుష్టి పొందలేకుండా ఉన్నాడు.

అలక్ష్యం పైమీదిబట్ట పర్ణకుటీరంలోకి విసరి, శిల్పానికి సిద్ధపడ్డ శిలాపీఠంమీద కూర్చుండి విసుగుకలగా విహ్వలత జారే చూపులతో నేల చూచేడు. ఉడికిన హృదయంలో బుద్బుదాలలాగు ఊహలు పొడమి అడగుతున్నాయి. శిల్పప్రేమ ఉద్రిక్తమయింది. వాని పెదవులు కదకాయి. శరీరములో నేదో ప్రాకుతూన్నట్టనిపించింది. మొగాన చెమట చిత్తనికురిసింది. దోసిలిలో ముఖమానికొన్నాడు. క్షణమాత్రం కదలకుండ కూర్చుని తలయెత్తాడు. ఎఱ్ఱదనం పోయి సామాన్య స్వసత తోచిందా ముఖంలో. మెచ్చగా నిట్టూర్చి నేలను కుప్పగా పడియున్న పనిముట్లు చూచేడు-పాడియైన ఉలులు వేర్వేరు కొలలు, వేర్వేరు రూపాలు. వానిలోకి వంగి సగర్వంగా చూచేడు-సానందంగా ఒక ఉలిని మాత్రం మునువ్రేళ్ళతో పైకెత్తేడు. దాని వాడి, అంతకంటె వాడియైన చూపులతో పరీక్షించేడు. అంతలో వారి చూపులు, కళాసౌధాగ్రాన కెగబ్రాకేయి- అని అక్కడి అంతఃపుర ప్రదేశము నపేక్షించి అందే తిరుగులాడుతున్నట్టు-వానికి క్రింది చూపే లేదు. వ్రేలిపట్టు వదలి ఉలి నేలపడినది. అదికూడ అతడు గుర్తించలేదు. చూపులు అటూ యిటూ చెదరి కార్యదీక్ష సడలించుకొనునేమోనని భయపడినట్టు కన్నులు మూసికొన్నాడు క్షణకాలం ఆ పెద్ద సొగసెప్పటితో.

కన్ను తెరచేడు గోపాచారి జ్ఞానతేజస్సుతో ప్రజ్ఞాపాటవంతో-సూత్న కళాభిరుచితో, సూ

* ఆనందవాణి

లొంగున్న దిటవుదనంతో. విశ్వబ్రహ్మనుగూడ చరికింగొనని శిల్పసామర్థ్యం వాని ప్రతి రోమకూపమునా పొటమరించింది. తాకేడు తల యూచేడు. నిలిచేడు రాతితోకూడ నిలువరం చూపేడు.

కుటీరం కోటదుర్గంగా నుద్దేశించేడు.

దేవాలయం, వరాహస్వామి దేవాలయం సగము కట్టుపనిలో నున్నది. దానికయి ఎన్నో శిల్పములు తీర్చవలసినవాడు గోపాచారి ఆలస్యము చేయకుండా అందించవలసిందని అధికారి ఆజ్ఞ. ఇంకనూ మంటపముల నిర్మాణం కావాలి. ప్రాకారం నిలవాలి, ఎంతపనియయినా ఉంది. గోపాచారి సామర్థ్యం అక్కడివారందరూ కొలదిగనో గొప్పగనో ఎరిగినవారే. స్వామివారి కళ్యాణమంటప నిర్మాణం కావాలి. జిలుగు కంబాలు, చిత్రశిల్పాలు చిన్నచిన్నవి ఎన్నెన్నో తయారు చేసేడు. ఏదో తయారుచేస్తున్నాడా పర్ణకుటీరంలో. చిరుసుత్తుల చప్పుడు వినబడుతూంది. సందడి వినబడుతూంది. గోపాచారి ఇలువరం విడచి యీవలకు రావడం మానేశాడు. కార్యదీక్షగా మారిపోయి సంచలనమాత్రంగా ఆ కుటీరంలో కదలుతున్నాడేమో. గోపాచారి గొప్పపనివాడు. కొన్నాళ్ళకీతని శిల్పంతో లేచిన యీ దేవాలయం 'దేవతానిర్మాణ' మనుకుంటారు. ఇలాటి మెప్పువాక్యాలా అరుపంచను ఎడప తాకుతూ జారుతూ ఉండేవి. అతడు వినవలెనని ధ్వనించిన కుతుకములు కావవి. కోకిల ఎవరి వినికికోసం కూస్తుంది. రసానుభవం దాని నట్లు పరికింపదూ? ఇక్కడి ఇది కర్ణపేయమయిన కూతే, విగ్రహంలో వలె భయంలేదుగా.

అతడు విన్నాడో లేదో. అనాడు కుటీరపు వాకిలి తెరచేడు. రసానుభవంకోసం ఎన్నో చూపులా కుటీరంలోకి తేనెటీగలలాగు రయిమని యెగిరేయి. ఎందరో ప్రోగయి వారా యిలువరపు పరిసరాల కటికరాల నూదినిలచి. అద్భుతకళా ప్రదర్శనం చేయబోతున్నాడా గోపాచారి. నిండుకుండవలె అనన్యసాధ్యమయిన సంతుష్టితో, ఫలావాప్త్యనంతర విరామవేళంతో ఆ జనసమూహాన్ని చూస్తున్నాడు.

యజమానుడు పట్టుబట్టలు కట్టుకొని పంగనామములు తీర్చుకొని వేయి మొగ్గలగుత్తిలో ఒక్క


కుష్టు ★ బొల్లి

అన్నిరకముల కుష్ఠులకు, బొల్లి వ్యాధులకు, ఇతర చర్మవ్యాధులకు గ్యారంటీగా పనిచేయుచున్నవి.

మా ఔషధ రాజములే!!

క్రొత్తగా అచ్చువేయబడిన మా తెలుగు పెద్ద కేటలాగులు, 10 భాషలలో ముద్రించియున్న కేటలాగులు, యోగ్యతాపత్రములు ఉచితము!

రెడ్డి & కో., (రిజిస్టర్డు) ★ H. O. గోపాలపురం (వయా) తణుకు, తూ. (గోదావరిజిల్లా)

బ్రాంచ్ ఆఫీసులు:

బెజవాడ గాంధీనగరం ★ వాల్తేరు R. S. ★ కటక్ బక్సిబజార్ ★ సికిందరాబాదు 8560 కింగ్సువే

నెల్లూరు కాపువీధి ★ ఫజిల్‌నగర్ గోరక్‌పూర్

పై విరిసిన పూవులాటి ముఖంతో ఆ జనసమూహం నడుమ నిలచేడు అంతిదనుక.

గోపాచారిని చూచి ఆతడు కొంత ముందుకు వచ్చేడు వానికి చేరువగా, గోపాచారి సంతుష్టిగా సవినయంగా చేతులు మొగిడించేడు. వాని చూపులు వాని సంసిద్ధతను ప్రకటిస్తున్నాయి. మంగళతూర్యాలు మ్రోగుతున్నాయి, వాని లయను గోపాచారి హృదయం త్రుళ్ళింత వేస్తూంది. స్వస్తి వాక్యములు రేగుతున్నాయి. ప్రజల హృదయాలు రసప్లుతములవుతున్నాయి. సరస్వతి ముఖే ముఖే సంచరిస్తూందప్పుడు. ఆమె దివ్యమంగళ విగ్రహం వారి కన్నుల కగుపడుతుందన్నట్టు చూస్తున్నారు అందరూ.

గోపాచారి ఇలువరంలోకి వెళ్ళేడు. మంగళతూర్యాలాగినవి. కొబ్బరికాయలు బండరాళ్ళయని భళ్ళుభళ్ళున పగిలినవి. ఇరువురి సహాయమున పలుచని యుత్తరీయము ముసుగులో ఇలాకరం ఈవలకు వస్తురూపమున తెచ్చేడంత దీక్షతో పోగించిన తన కళాప్రజ్ఞ.

ఆ ముసుగు చిరిగేటట్టు చూచేయి ఇన్ని తల కన్నులూ ఆ శిల్పచ్ఛాయను, పలువురు పలు కాలవారి యూహాలకొక్కి ననుసరించి శిల్పప్రాశస్త్యమును గుసగుసలలో మెచ్చికొనుచున్నారు. సాంద్రముగ ముసుగులో డాగిన శిల్పమునకు గుసగుసలలో డాగిన మెప్పులు ఎంతో సహజంగా దగలేయి.

గోపాచారి అందరి ముఖాలూ తేరి చూస్తున్నాడు. అందులో నల్లాచారి గ్రీష్మముఖం వానికి నచ్చింది. గోపాచారి ముఖకళ కాస్త మారింది.

మహూర్తం! మహూర్తం అని చేతిబంగర ంచీలోకి చూచాడా యజమానుడు-పటము తొలంచి శిల్పము పరీక్షించవచ్చునా? అని యజమాని అంతరంగిక కార్యదర్శి గోపాచారి నుద్దేశించి డిగేడు.

మహూర్త మవడంతోనే అదరిపడ్డ గోపాచారి-ఈదుటపడ్డ వాని ప్రశ్నను సారకంగా గుర్తించేడు-జవాబుమాత్రం చెప్పలేదు-జనసమూహం క్కబడి క్రిక్కిరిసిపోతూంది-అది చూచేడు గోపాచారి, ఎన్ని జతల కన్నులు ఎంతటి ఉత్సాహం-మాటాడజాలని ఏదో ఉబలాటం ఉక్కిరి బిక్కిరిగా వానిలో తరంగిస్తూంది-ఎట్టిని ముఖంతో యజమాని వైపు చూచేడు-ఉదయరాగం ముదిరిన ఆ శీతసమయం ఎంతో ఉత్సాహజనకంగా ఉంది. గోపాచారి చేతులు కళాపరిచయాన్ని సూచిస్తూ ఆ శిల్పంవైపు కదలేయి.

వలదని వారించే అంతరంగిక కార్యదర్శి-ఆ గౌరవం తన కొసగమని ప్రార్థనారకంగా యజమానివంక చూచేడు-గోపాచారి కొంత ముడిగేడు గాలి తాకున నిద్రభంగిలాగు-ఎక్కడో తన ఉత్సాహం ఎందుకో వెను కాడుతూంది-ఏమేమో అనుకుంటున్నాడు.

ఇంతలో యజమాని ఆ తెర తొలగింపు గౌరవము తన అంతరంగిక కార్యదర్శి కొసంగి వానినొక యుత్తయిన రాతిపయిని నిలువ నియోగించి గోపాచారి శిల్పమును గూర్చి కొన్ని మాటలాడుచున్నాడు-ఉన్నత పీఠ మెక్కిన యాతడేమంటున్నాడో గోపాచారి వినలేదు-ఏదో తనలోనుండి తగ్గి సన్నసన్నగ జారిపోతూన్న ట్లూహించుకొంటున్నాడు.

మంగళతూర్యాలూ, స్వస్తివాక్యాలూ, కరతాళధ్వనులూ మిన్నుముట్టేయి-తెర తొలగించేశాతడు-మెరపుతీగ దాసినట్టున్న కళ్ళు మిరుమిట్లుగొన్నాయి-ఇన్ని హృదయాలూ దడలాడేయి-యజమాని చేసన్న నెరిగి అంత సందడీ ఆగింది ఒక్కమారుగా.

అందరితోపాటు గోపాచారి తన శిల్పాన్ని చూచేడు తేరి-అది యొక సుందరీ విగ్రహము-"ఇది నా రచనయేనా?" అన్నట్టాశ్చర్య మంకురించింది వానిలో, ఇంతవరకు ఎరుబత్తెపు వెలుగులో ఇంటిలోనే చూచేడు-ఇప్పుడో వెలుగు వెల్లువ ఆ విగ్రహశిల్పాన్ని ఉత్తేజింప చేస్తూంది-సందులూ నిమ్నోన్నతాలూ, అవయవ సంబంధ పరిమాణములూ అన్నీ కూడా అతి సుందరంగా తోచేయి వానికి-అది స్వామివారి కల్యాణమంటపము, నడుమ నిలబడి నృత్యం స్ఫురింపవలసిన వేశ్య నుద్దేశించి మలచిన శిల్పం-అభినయ సూచకంగా మలచిన ఆమె చేతులనుండి మనోహర లాలిత్యం వెడలుతూంది-దూరముగ నిలచి దుర్భిణిలో నుండివలె చూస్తున్నాడు గోపాచారి, అది తన రచన-అద్భుత రచన - ఆ ముఖలక్షణం - ఒక

పైపునుండి ముదురాలిగను వేరొకపైపునుండి ప్రౌఢగను తోస్తూంది - ఆ పెద్దకన్నులలో వెలడిచూపు తాండవిస్తూంది - గోపాచారి సహాంశిల్పి - ఆ విగ్రహాము కన్నులే చూస్తున్నాడు - చూచినకొలదీ వాని హృదయ మవశమై ఏదో ప్రవసలోకి తన్నీడ్చుకొని పోతూంది- ఏదో అగాధములో తాను పడిపోబోతున్నా డనుకున్నాడు-చేరువనున్న తన సేవకుని భుజం గట్టిగా పట్టుకొన్నాడు-తిరుగా మంగళతూర్యాలు మ్రోగుతున్నాయి-వాని కాడలు జల్లుమని గడగడ వడకింది-వాని హృదయం ముందుకు దూకుతూంది- కాళ్లు సంకెళ్ళలో నున్నట్టు గడగడలాడుతున్నవే గాని కదలి అడుగు పెట్టలేకున్నవి-వానికేమి కావలెనో వానికే తెలియలేదు-వెలితి మాత్రం-వానిని వేచుకొని తింటూంది-అది యేమిటి అని ఆలోచనకుకూడ వానికి నిలుకడ లేదు- వాని అలజడిని గురించి సేవకుడు వెలవెలబోతున్నాడు- వీరి నెవరు గుర్తించేరు !-పురోహితులూ పూజారులూ- ఆళ్వారులు-ఆచార్య గురువులూ అంతకంటె పై వాళ్ళూ ఆ శిల్పాన్నావరించి-పూజలూ పుణ్య రచనలూ పలుతెరగుల సంతరిస్తున్నారు-శాస్త్ర వాక్యాలు చదువుతున్నారు సాంప్రదాయా లేకరవు పెడుతున్నారు. అందరి చూడ్కులూ అటే ఉన్నాయి.

గోపాచారి చూడ్కులు మాత్రం ఆ శిలావిగ్రహం ముఖమునుండి మరలింపలేకుండా ఉన్నాడు- కరకు ఉలితో కావలసినంత లాలిత్యమును ఆ ముఖమునకు సమకూర్ప గలిగినవాడు- ఆ మెత్త మెత్తని, సూక్ష్మదృష్టుల బరపి ఆ ముఖమును మరింత లలితముగ చేయగలడేమో ! చూచిన కొలదీ వాని చూడ్కులు వాడి తేరుతున్నాయి. వాని కొనలు హంసతూలికాగ్రములకంటె సున్నితములై, సుకుమారములయి ఆ విగ్రహాము చెక్కులు తుడుస్తున్నాయి-కను లొత్తుతున్నాయి- వానిలో నేదో తుపానుఘోష వలె లేగి వాని ప్రేవులను కదలించేస్తూంది-చూచి-చూచి కను లొక్కసరి మూసికబోయి ఇంకేడు-ఆలా కంట నీరూరుతుందా ? ఆ కన్నని మొగుగు చెక్కుల ముడుతలు వడినవా ? నిత్య మందహాసమును చిలికే ఆ పెదవుల కట్టుబాటులో విషాదరేఖలు తలచూపుతున్నాయా ? ఆ విగ్రహాము తన్నే తల్లిని బిడ్డవలె చూచినట్టు చూస్తూందా ! తానే అక్కడ గలవారందరిలోనూ ఆమెకు (ఆ విగ్రహామునకు) చిరపరిచితుడు-వాని వెచ్చని యూర్పులలో విరిసిన ఆ చెక్కు లిప్పుడు వాడినవేమో! వాని లలిత దృగ్వల్లికతో కాటుక దిద్దుకొన్న ఆమె కన్ను లిప్పుడు చెమ్మగిల్లుచున్నవా ?

ఎడబాటు-తన సందిటు, తన కనురెప్పల నీడ, తన యూర్పు టలల కదలికల, పెరిగి, పెద్దదియై, యాటలాడుకొన నెరిగిన-ఊహాలో గదదిక పొడమింది వానికి-ఊర్పు లామె నంటుటకో అనునట్లు- వడివడి వెడలుతున్నాయి.

తిరుగా మ్రోగ నారంభించిన మంగళనాదం వానిని బాహ్యచైతన్యానికి లేపింది-లేపింది. త్రుళ్లి పడి నిద్ర మేల్కొనినవానివలె అతడు ఎదుట చూచేడు.

ఆ విగ్రహాము జాలిగా తలయూచి వానివంక కన్నీటిచూపులు ప్రసరిస్తూంది-ఆ తలయూపెంతో సహజంగా సత్యంగా, సత్యంగాకూడా వాని హృదయం తాకింది.

కన్ను లంతలుగా విప్పి ఆ విగ్రహ పరిసరాలు పరికించేడు గోపాచారి-దాని నెత్తికొనిపోతున్నారు కళ్యాణమంటపమున గట్టిపెట్టుటకు-గోపాచారిలో ఏదో అపూర్వాభిమానం లేగింది-తారాజువ్వవలె మిణుగురులు ఊరుస్తూ ఒక్కపరుగున ఆ విగ్రహాన్ని సమీపించేడు-అక్కడివారిలో త్రోవ చేసికొని-ఆ విగ్రహామును చేరబోయి ముఖము ముఖమంట నిలచి దాని కన్నులలోకి చూచేడు- జాలితో వాని ప్రేవులు దేవుకొనిపోతున్నాయి- తన రచన-అప్రయత్నంగా వానిచేతులా విగ్రహాము నడుము చుట్టినవి-వానికి హృదయం పులచనయి శరీరమంతటా ప్రవహించింది- ఆ విగ్రహాము వక్షోభాగమున తలవాని, మూతికడ్డ కనురెప్పల తొలగ త్రోపికొని నీటివెల్లువ జల్లున ప్రవహించింది- అతడు వడకుతూన్న పెదవులతో వెక్కి-వెక్కి- యేడ్చాడు.

ANANDAVANI is printed by V. AZIZULLA at Deccan Times Press Madras.
and published by V. KALIDAS, at 12 Thambu Chetty Street, Madras.
Editor: V. KALIDAS, Associate Editors : Audra Seshagiri Rao B.A . Mudda Viswanadham.